విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 18 మార్చి 2025 8 పేజీలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు శ్రీవారి దర్శనాన్ని టిటిడి కల్పించనుంది. ఈ విధానం మార్చి 24 నుండి అమల్లోకి రానుంది. ఇందులో భాగంగా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సంబంధించి తెలంగాణ ప్రజా ప్రతినిధుల నుండి సిఫార్సు లేఖలను ఆది, సోమ, వారాల్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుంది.



తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలకు

శ్రీవారి దర్శనం

- మార్చి 24 నుండి అమలు

2

మహిళలకు భరోసా కల్పించే విధంగా ఉండటమే

శక్తి టీం ముఖ్య ఉద్దేశం

2

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- బిఎస్ఐ బ్రోచర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ రిసోర్స్ పర్సన్ డా. జనార్ధన్ తదితరులతో కలిసి బ్యూరో ఆఫ్ ఇండియన్ (బిఎస్ఐ) స్టాండర్డ్స్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి15 న నిర్వహణ ఉంటుందని తెలుపుతూ వినియోగదారులు వస్తువుల కొనుగోలు, సేవలు పొందే క్రమంలో నాణ్యత ప్రమాణాలు కచ్చి తంగా పాటించాలని సూచించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ఆధర్వంలో

2

పరీక్ష కేంద్రాల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : సోమవారం తిరుపతి పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాల, ఎంజీఎం పాఠశాల నందు ఉదయం 9.30 గంటలకు ప్రారం భమైన పదవ తరగతి పరీక్షల నిర్వహణ సరళిని, పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన వసతులను జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పరిశీలించారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతు న్నాయని పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, త్రాగునీరు,

మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను పరిశీలిం చారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందు బాటులో ఉండాలని సూచిం చారు. ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కు తావులే కుండా పగడ్బం దీగా పరీక్షలు నిర్వహించాలని పరీక్షల నిర్వహణ సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీలలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.యన్ కుమార్, తదితరులు ఉన్నారు.

టార్గెట్ గురిపెట్టిన ప్రతి ఒక్క పోలీస్

ఫైరింగ్‌లో నైపుణ్యం పొందాలి

– జిల్లా ఎస్పీ .వి.హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర - తిరుపతి : వార్షిక ఫైరింగ్‌లో బాగంగా జరుగుతున్న ఫైరింగ్ ప్రాక్టీసు ఈ రోజు కల్యాణి డ్యామ్ వద్ద గల పోలీస్ డిపార్టుమెంటుకు చెందిన ఫైరింగ్ రేంజ్ నందు పోలీస్ అధికారులు, సివిల్ పోలీస్ సిబ్బంది మరియు ఏ.ఆర్. సిబ్బంది, అధికారులకు ఫైరింగ్ ప్రాక్టీసు నిర్వహిస్తుండగా జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు.ఎస్పీ కూడా స్వయంగా పలు రకాల తుపాకులతో పొజిషన్ లో అత్యాధునిక ఆయుధాలతో ఫైరింగ్ ప్రాక్టీస్ చేసి సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భముగా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలక మని అత్యవసర సమయాలలో ప్రజల,ప్రభుత్వ, ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలాసంసిద్ధులై ఉండాలని తెలిపారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్ నందు ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచిం చారు. ఫైరింగ్ రేంజ్ నందు క్రమశిక్షణ అత్యంత ప్రాము ఖ్యం వహిస్తుందని

2

పేదలు, కార్మిక వర్గాలకు

ఇంటి స్థలాలు కేటాయించాలి

- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్

పూర్తి 2వ పేజీలో

టిడిపి నేత రామకృష్ణ

హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఇద్దరు నిందితులను అరెస్టు చూపిన జిల్లా ఎస్పీ!

2

శ్రీవారి దర్శనం

(మొదటి పేజీ తరువాయి) (సోమ, మంగళవారం దర్శనాలకు గాను) అదేవిధంగా రూ. 300 దర్శనం టికెట్లకు సంబంధించి సిఫార్సు లేఖలను బుధ, గురు వారాలలో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని (ఏ రోజు కా రోజు దర్శనం) తెలియజేయడమైనది. (ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 06 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుంది). ఇప్పటివరకు సోమవారం విఐపి బ్రేక్ దర్శనానికి గాను ఆదివారం ఆంధ్ర ప్రజా ప్రతినిధుల నుండి స్వీకరిస్తున్న సిఫార్సు లేఖలు ఇకపై శనివారం నాడు (ఆదివారం దర్శనం కొరకు) స్వీకరించబడతాయి. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించిన అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న అనంతరం టిటిడి ఈ మేరకు నిర్ణయించింది.ఈ మార్పులను భక్తులు దృష్టిలో ఉంచుకొని టీటీడీకి సహకారం చవలసిందిగా కోరడమైనది.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

(మొదటి పేజీ తరువాయి) పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతి వినియోగదారుడు తప్పక బిఐఎస్ కేర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వినియోగదారులు వస్తుసేవల వివరాలు తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ యాప్ ద్వారా వస్తువు తయారీ నుండి ల్యాబ్ అనుమతుల వరకు సవివరంగా సమాచారం అందిస్తుంది అని తెలిపారు. వస్తువులకు ఐఎస్ఐ, ఎలక్ట్రానిక్ వస్తువులకు సిఆర్ఎస్, బంగారు ఆభరణాలకు హాల్ మార్క్ వంటి గుర్తులు గమనించి కొనుగోలు చేయాలని తెలిపారు. వస్తువులను కొనుగోలు చేసినప్పుడు వాటి యొక్క నాణ్యత ప్రమాణాలు ఉన్నాయా లేదా అని సరి చూసుకోవాలని, నాసిరకం వస్తు సేవలను గుర్తించిన ఎడల సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ డా.యాసుఫ్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఫైరింగ్‌లో నైపుణ్యం పొందాలి

(మొదటి పేజీ తరువాయి) కావున ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు ఫైరింగ్ ప్రాక్టీసెస్ ను జాగ్రత్తగా చేయాలని సూచించారు. అనంతరం ఏ.ఆర్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ ప్రక్రియ గురించి ఎస్పీ పలు సూచనలు అందించారు. ప్రతి ఒక్క బుల్లెట్ టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలన్నారు.తిరుపతి జిల్లా రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అన్నారు. అంతేకాకుండా ప్రపంచ ప్రసిద్దిగాంచిన శ్రీ వెంకటే శ్వర స్వామి వారి ఆలయం ఇక్కడే ఉన్నందున ఇక్కడ విఐపి లు, వివిఐపి లకు ఒక వక్క సరైన భద్రతను కల్పిస్తూ.. మరోపక్క ప్రజా రక్షణ కొరకు అహర్నిశలు పాడుతున్నారని సిబ్బందిని కొనియాడారు. ఇలాంటి పరిస్థితిలో ప్రముఖులకు భద్రత కల్పించాలని వారికి రక్షణ కల్పించాలని కొన్ని నెలలు శిక్షణ అవసరమని అందులో భాగంగానే వార్షిక ఫైరింగ్ లో భాగంగా నిర్వహించడం జరుగుతున్నదన్నారు.ఈ కార్యక్రమంలో బి.హేమంత్ ట్రైన్ ఐపిఎస్, అదనపు ఎస్పీలు ఐ. రామకృష్ణ తిరుమల, నాగభూషణం క్రైమ్స్, శ్రీనివాసరావు సాయుధ దళం, డీఎస్పీలు, సిఐలు, ఆర్.ఐ లు పాల్గొన్నారు.

మండలంలో ప్రశాంత వాతావరణంలో మొదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

విశాలాంధ్ర - పలమనేరు : మండలంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు 7 కేంద్రాలలో సోమవారం నుంచి ప్రారంభమైనది. గవర్నమెంట్ హై స్కూల్,పలమనేరు లో 200 విద్యార్థులకు గాను 199 మంది, గవర్నమెంట్ జూనియర్ కాలేజి పలమనేరు లో 195 విద్యార్థులకు గాను 195 మంది, ఓ ఎల్ ఎల్ హై స్కూల్ లో 199 మంది కి గాను 198 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు),పలమనేరు లో 200 మంది కి గాను 200 మంది, ఎలెనా బెట్టిని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో 215 మంది కి గాను 213 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , కొలమాసనపల్లి లో 167 కు గాను 167 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , పెంగరగుంట లో 201 కి గాను 196 మంది, మొత్తం గా 1377 మంది విద్యార్థులకు గాను 1368 మంది విద్యార్థినీవిద్యార్థులు తెలుగు పరీక్ష వ్రాయడం జరిగింది. మండలం లో 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా నుంచి ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబెర్ అరుణ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు),పలమనేరు మరియు ఎలెనా బెట్టిని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ను సందర్శించారు . మండలం లో అన్ని సెంటర్స్ లో విద్యార్థినీవిద్యార్థుల కు ఫర్నిచర్,త్రాగునీరు, లైట్స్, ఫాన్స్ సౌకర్యం అందించడం జరిగిందని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని ప్రశాంత వాతావరణం జరిగిందని మండల విద్యాశాఖాధికారులు పి. లీలారాణి, సి .బాల సుందరం తెలియజేశారు.

హత్య కేసును చేదించిన పోలీసులు

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని పోలీస్ స్టేషన్ నందు జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ సోమవారం రోజున మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని చంద్రమాకులపల్లి పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన టిడిపి నేత రామకృష్ణ హత్య కేసు ను చేదించామన్నారు ఈ హత్య రాజకీయ ఆధిపత్య పోరులో జరిగినట్లు గుర్తించామన్నారు హత్య కబడిన రామకృష్ణ ఆర్థికంగా బలంగా ఉండడంతోపాటు గ్రామంలో ప్రజల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పరిష్కరించే విధంగా పేరు సాధించడం జరిగిందని అందులో భాగంగానే వైసీపీ నేత వెంకట్ రమణకు టిడిపి నేత రామకృష్ణకు ఆధిపత్య పోరులో తరచూ గొడవలు జరిగినాయి అన్నారు అందులో భాగంగా ఫిబ్రవరి 10న వైయస్సార్ పార్టీకి చెందిన పలువురు తో రామకృష్ణకు గొడవ జరగడంతో ఇరువర్గాలు పుంగనూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది కేసు రిజిస్టర్ చేశారుగాని ఈ కేసు కు సంబంధించి పుంగనూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు పురోగతి లేకపోవడంతో ఈనెల 15వ తేదీన ఉదయం టిడిపి నేత రామకృష్ణ కుమారుడు సురేష్ తన ఇంటి వద్ద వస్తుండగా వైయస్సార్ పార్టీకి చెందిన కే వెంకటరమణ ఒకసారిగా వేట కొడవలితో వచ్చి దాడి చేస్తుండగా రామకృష్ణ తమ కుమారుని రక్షించే క్రమంలో అడ్డుపడడంతో రామకృష్ణ పై వేటకుడవలతో నరకడం జరిగిందన్నారు ఆయనను వైద్యశాలకు తీసుకుని వెళుతుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగిందన్నారు కానీ ఈ హత్య కేసులో ప్రధాన నిందితుడు ఏ వన్ గా కే వెంకటరమణ ప్రత్యక్షంగా దాడిలో పాల్గొన్నారు ఎ2 మహేష్ హత్యకు ప్రేరేపించడంతోపాటు ఉపయోగించిన ఆయుధాన్ని సరఫరా చేశాడు ఇతను పరారీలో ఉన్నాడు ఏ 3గా త్రిలోకనాయుడు కుట్ర రచనలు పాలుపంచుకోవడం జరిగింది ఇతను కూడా పరార్ లో ఉన్నాడు ఏ4 ఎస్ రజిని కుట్ర రచనలో పాలుపంచుకున్నారు కానీ పరారీలో ఉన్నది ఏ 5 రెడ్డప్ప రెడ్డి రాజకీయంగా ప్రభావశీలి ఈ దాడికి మూల కర్తగా వ్యవహరించాడు అరెస్టు చేయడమైనది మిగతా నిందితులను అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దింపబడ్డాయన్నారు ఏ 5 రెడ్డప్ప రెడ్డి ప్రస్తుత పుంగనూరు ఎమ్మెల్యే పి.రామచంద్రారెడ్డి ప్రధాన అనుచరుడు హత్యకు ముందు మరియు తర్వాత నిందితులతో నిరంతరంగా ఫోన్ సంభాషణ కలిగి ఉన్నాడు నిందితులు పుంగనూరు నియోజకవర్గం రాజకీయ నాయకులైనటువంటి అక్కిసాని భాస్కర్ రెడ్డి ఎన్ వెంకట్రెడ్డి యాదవ్ సంగారెడ్డి మొదలగు వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి నిందితులు పలు భూ ఆక్రమణలు మరియు బెదిరింపుల గతంలో పాల్గొన్నట్లు ఆధారాలు లేవు గుర్తించామన్నారు స్వాధీనం చేసుకున్న హత్య ఆయుధాన్ని ఫోరెన్సిక్స్ పరీక్షలకు పంపడం జరిగిందన్నారు ముఖ్యంగా నిందితులు అందరూ గతంలో భూసెటిల్మెంట్లు చేసినట్లు గుర్తించామన్నారు వాటిని అన్నింటిని గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు వీరిపై మూడు సెక్షన్లో కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నామన్నారు చివరిగా నిందితులను అలాగే వాడిన కత్తిని మీడియా ఎదుట ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేర్ డి.ఎస్.పి డీ ప్రభాకర్ ఇన్చార్జి సీఐ రాంభూపాల్ పాల్గొన్నారు.

ఇంటి స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర - పుత్తూరు: విజయపురం మండలంలో కెవి పురం జగనన్న పేరుపైన 85మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగింది, కానీ స్థలాలు చూపించలేదు. రెవెన్యూ అధికారులు స్పందించి న్యాయం చేయాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు డిమాండ్ చేశారు. సోమ వారం నగిరి నియోజకవర్గంలోని పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండ ఈ అధ్యక్షతన టవర్ క్లాక్ నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ అధికారానికి వచ్చిన తర్వాత పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలాల కేటాయిస్తామని ప్రకటించడం జరిగింది నగిరి పట్టణంలో మరియు విజయపురం మండలాల్లో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు గతంలో జగనన్న పేరు పని ఇచ్చిన ఇంటి పట్టాలకు ఇప్పటికీ చాలా మంది పేదలకి స్థలాలు మాత్రం చూపించలేదు కావున వెంటనే అధికారులు జగనన్న కాలనీలో ఇచ్చిన పట్టాలకు సంబంధించి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు నాకీరులో ఉన్న పేద మైనారిటీలకు రోజు వాళ్ళు కూలి కింద పని చేసుకుంటూ నెలకు 3000, 4000 ఇంటి బాడుగలు చెల్లించలేక కుటుంబ పోషణ భారంగా మారుతున్నది కావున అర్హులైన అందరికీ మీరు సర్వే చేసి ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు పాత ఆర్ కార్డు లో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు పూర్తిస్థాయిలో సర్వే చేసి అర్హులైన వారందరికీ పంచాయతీలో ఉన్న భూమిని ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మేమే భూమి పైన పోరాటం చేసి పేదలకు పంచుతామని హెచ్చరించారు ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ నవీన్ లో ఇంటి స్థలాలు పేదలందరికీ ఇవ్వాలని గత నెల ఎమ్మార్వో కార్యాలయం దగ్గర మున్సిపల్ కార్య కమీషనర్ అర్జీలు ఇవ్వడం జరిగింది కనీసం అధికారులు స్పందించలేదు కావున ఈ రోజు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నగిరి ఆర్డీవో కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ర్యాలీ నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కార్పొరేషన్ లో పనిచేయు మున్సిపల్ కార్మికులకు స్వీపర్స కాలనీలో ఏర్పాటు చేయడం జరిగింది. కానీ నగిరిలో మాత్రం ఇంతవరకు ఏర్పాటు చేయలేదు కావున ఇప్పటికైనా నగిరి మున్సిపల్ కార్మికులకు స్వీపర్స్ కాలనీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు .నగిరి ఆర్డిఓ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలకు సంబంధించి వినతిపత్రం అర్జీలు ఇవ్వడం జరిగింది అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ కేవీపురం పాతార్కాడు గ్రామాలకి నేరుగా పరిశీలించి న్యాయం చేస్తామని నగిరి లో పట్టణంలో వచ్చినటువంటి ప్రతి అర్జీని మేము సర్వే చేసి అర్హులైన అందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు సిపిఐ పార్టీ నగిరి నియోజకవర్గ కార్యదర్శి ఏఐటియుసి పట్టణ నాయకులు మురళి శాఖ మరియు శేఖర్ శిరవుద్దీన్ రవి రాజా బాలసుబ్రమణ్యం నాగరాజు చిన్న రాజు సేటు రఫీ సతీష్ శేఖర్ చంద్ర చందామరై మహిళా సంఘం నియోజకవర్గ నాయకులు శ్యామల రాధా కవిత మౌనిక భూలక్ష్మి ఎల్లమ్మ పార్వతి హంస రహమతు పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు .

మామిడి ఫ్రూట్ కవర్లు

50 శాతం రాయితీతో పంపిణి

విశాలాంధ్ర - పలమనేరు : ఉద్యాన శాఖ ద్వారా మామిడి ఫ్రూట్ కవర్లు 50 శాతం రాయితీ పై ఇవ్వబడునని ఉద్యాన శాఖ అధికారి లక్ష్మీ ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ . ఒక రైతుకు రెండున్నర ఎకరాలకు 10000 కవర్లు ఇవ్వబడునని ఒక కవరు పూర్తి ధర రెండు రూపాయలు కాగా రైతు కట్టవలసిన మొత్తం ఒక రూపాయి ఒక కవరుకు చెల్లించవలసని తెలిపారు. మామిడి కాయలు నిమ్మకాయ సైజ్ లో ఉన్నప్పుడు కాయలకు కవర్లు కట్టడం వలన కాయ మంచి రంగు, నాణ్యత కలిగి మార్కెట్ లో అధిక ధర పలుకుతుందన్నారు. కనుక కవర్లు కావాల్సిన రైతులు మీ పరిధి లోని రైతు సేవ కేంద్ర సిబ్బంది దగ్గర కానీ,ఉద్యాన అధికారి (7995086957) కానీ సంప్రదించాలని కోరారు. మామిడి

కవర్లు పలమనేరు లోని మొరం రైతు సేవా కేంద్రం నందు పంపిని కి సిద్దం గా అందుబాటులో ఉన్నాయని ఉపయోగించుకోవాలని కోరారు.

సత్యవేడు బిజెపి మండలాధ్యక్షుడుగా ఎస్.బాలాజీ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు బిజెపి మండల అధ్యక్షులుగా పాలగుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నాగ రాజు కుమారుడు ఎస్ బాలాజీ నియమితులయ్యారు. సోమ వారం స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అసోసియేషన్ కార్యాలయంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, జిల్లా ఆర్ఓ రాటకొండ విశ్వనాథం అధ్యక్షతన బిజెపి బూత్ కమిటీ అధ్యక్షులు,నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడుగా సత్యవేడు బాలాజీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బిజెపి మండల అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ మండలంలో బిజెపి బలోపేతానికి సాయి శక్తుల కృషి చేస్తానన్నారు. క్షేత్ర స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీని పటిష్టం చేయడంలో నాయకులు కార్యకర్తల సహకారం తీసుకుంటానని ఆయన చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వాన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నట్టు గుర్తు చేశారు. తనకు ఈ



గురుతర బాధ్యతలు అప్పగించిన బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు,బిజెపి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. తదనంతరం నూతనంగా ఎన్నికైన బాలాజీకి నేతలు పలువురు సాలువ కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బందారు మోహన్ బాబు,సీనియర్ బిజెపి నాయకులు వెంకటేశ్వర్లు ,జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మునికృష్ణయ్య,బూత్ కమిటీ అధ్యక్షులు సభ్యులు మొదలైన వారు పాల్గొన్నారు.

ఐడి కార్డ్ పోయినది

పి.ప్రవీణ్ కుమార్ S/o. పి.గణపతి అను నేను HDFC బ్యాంక్ తరపున లలితాఫైనాన్స్ లింక్ అనే ఏజెన్సీలో కలక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నాను. ది. 17-03-2025 న పని నిమిత్తం నేను తిరుపతి నుండి చంద్రగిరి కి వెళ్ళుచుండగా మార్గ మధ్యలో నా HDFC బ్యాంక్‌కు సంబంధించిన ఐడి కార్డ్ నెం. 241001097200693 పోయినది. దొరికిన వారు వెంటనే సంప్రదించండి.

✆7032461931

ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర – సత్యవేడు: సత్యవేడులో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.ఇందులో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 200 మంది విద్యార్థులు గాను 199 మంది హాజరైనట్టు పరీక్షల చీఫ్ కార్తీమునిసుబ్రమణ్యం పేర్కొన్నారు.పది గదులలో విద్యార్థులు పరీక్షలను వ్రాయగా డిపార్ట్మెంట్ అధికారి హరినాథ్ పర్యవేక్షించారు.జ్యోతిరావు పూలే బాలుర గురుకుల కేంద్రంలో 190 మంది విద్యార్థులు గాను 189 మంది హాజరైనట్టు పరీక్షలు చీఫ్ మారయ్య పేర్కొన్నారు.డిపార్ట్మెంట్ అధికారి వి కే సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో ఇక్కడ పరీక్ష కొనసాగింది. అలాగే బాలికల గురుకుల కళాశాల కేంద్రంలో పరీక్షల చీఫ్ విమల ఆధ్వర్యంలో జరిగిన పదవ తరగతి పరీక్షలకు 198 మంది విద్యార్థులు గాను 198 మంది హాజరయ్యారు.డిపార్ట్మెంట్ అధికారి హిజ్రానైల్స్ పరీక్షలను పర్యవేక్షించడం జరిగింది.తొలి రోజు తెలుగు,తమిళం పరీక్షలు నిర్వహించారు.పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12-45 వరకు కొనసాగింది.ఎటువంటి మాస్ కాపీయింగ్ చోటు చేసుకోకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందో బస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎస్ఐ రామస్వామి పర్యవేక్షిం చారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అవసరమైన తాగునీరు, వైద్యం కల్పించడం జరిగింది. పరీక్షలు ఈనెలాఖరు వరకు కొనసాగనున్నాయి.

ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర–చిల్లకూరు: మండలపరిధిలోని ఓడూరు గ్రామపంచాయతీ సచివాలయంలో సోమవారం నిపుణులైన ప్రభుత్వ వైద్యుల ద్వారా ఉచితంగా నోటి కేన్సర్ , గర్భాశయ కేన్సర్ మరియు రొమ్ము కేన్సర్ లకు సంబంధించి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిట్టేటి శ్రీనివాసులు , వైద్య సిబ్బంది, అంగన్ వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల పోరాటం ఉపాధ్యాయుల ఆరాటం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : పదవ తరగతి పరీక్ష పరీక్షలపై విద్యార్థులు పోరాటం చేస్తుంటే రూపాయిధ్యాయులు ఉత్తమ ఫలితాలకు ఆరాటపడుతున్నారు.సోమవారం నుండి ప్రారం భమైన పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మెరుగైన ఫలితాలే లక్ష్యంగా విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించారు. మండలం లోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు. ఆదివారం రాత్రి తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సాంఘీక శాస్త్ర ఉపాధ్యా యులు నాదెండ్ల మురళి, ఆంగ్ల ఉపాధ్యాయులు జగన్నాథం లు కలసి కల్లివెట్టు పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల గ్రామాలకు తలారివెట్టు, కురింజలం గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ఇంటి వద్దకు రాత్రి పూట నైట్ విజన్ వెళ్ళి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు మనోధైర్యంతో పాటు పబ్లిక్ పరీక్షలంటే భయం పోగొట్టేలా అవగాహన కల్పించడం జరిగింది. పరీక్షలు పూర్తయ్యే వరకు ఈ15 రోజులు టి.వి.లు, సెల్ ఫోన్,ట్యాబ్, ల్యాబ్ ట్యాబ్ వంటి వాటికి దూరంగా పిల్లలను ఉంచాలన్నారు. మెరుగైన మార్కులు సాధించడానికి చక్కని ప్రశాంత వాతావరణం ఇంటి వద్ద కల్పించాలని సూచించారు. కష్టతరమైన సబ్జెక్టుల పై కొంత ఎక్కువ సమయాన్ని కేటాయిస్తూచదవాలని, అందుకు ఇంటి వద్ద తల్లిదం డ్రుల సహకారం అందించి వారి భవిష్యత్తుకు పునాది వేయాలని తెలిపారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర- గూడూరు : గూడూరు పట్టణ, మండల పరిధిలో 8 పరీక్ష కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థిని , విద్యార్థులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రత్యేక తనిఖీ బృందాలు అధికారులు ఏర్పాటు చేశారు. సుమారు 1319 మంది గాను 1309 మంది హాజరైనారు. 10 మంది గైహాజరైనారు. విద్యార్థులు మొదటి రోజు కావడంతో తమ పిల్లలను తీసుకొని తల్లి దండ్రులు పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చి విడిచిపెట్టారు. అధికారులు , విద్యార్థిని , విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించారు. పోలీసు లు పరీక్ష కేంద్ర ల వద్ద 144 సెక్షన్ ను అమలు చేశారు.

కారు బోల్తా - నలుగురికి గాయాలు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ సమీపంలోని పురిటి పాలెం జాతీయ రహదారి వద్ద కారు బోల్తా పడి నలుగురికి గాయాలైన సంఘటన చోటు చేసుకుంది.గూడూరు రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు హైదరాబాదులో ప్రైవేటు సాఫ్ట్వేర్ కంపెనీలో పని చేస్తున్న మణికంఠ, అనూష,ఛాయా శ్రీ, మహేష్ అద్దె కారులో తిరుపతి నుండి హైదరాబాదు వెళుతుండగా గూడూరు సమీపంలోని పురిటి పాలెం జాతీయ రహదారి వద్ద డివైడర్ నూ ఢీకొని కారు బోల్తా కొట్టిందన్నారు. కారులో ఉన్న నలుగురికి గాయాలయ్యాయి అన్నారు హుటాహుటిన హైవే అంబులెన్స్ ద్వారా గూడూరు ప్రభుత్వ హాస్పిటల్కి తరలించి చికిత్స అందించారు. ఇద్దరికీ కాలు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు .

లోకోస్ యాప్ వల్ల ఒకే చోట

పొదుపు సంఘాల సమగ్ర సమాచారం

- సంఘమిత్రల శిక్షణా కార్యక్రమంలో వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్

విశాలాంధ్ర – సత్యవేడు: లోకోస్ యాప్ వల్ల ఇకపై పొదుపు సంఘాల సమగ్ర సమా చారం ఒకే చోట అందుబాటులోకి వస్తుందని తిరుపతి జిల్లా సత్యవేడు గ్రామీణాభివృద్ధి సంస్థ(వెలుగు) ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ చెప్పారు.సోమవారం స్థానిక శ్రీశక్తి భవనంలో లోకోస్ యాప్పై సంఘమిత్రల మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక రుణాలపై పారదర్శకత ఉండేవిధంగా లోకోస్ యాప్ను తీసుకొస్తున్నట్టు గుర్తు చేశారు.స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికాభివృద్ధి సాధించి ఆదర్శంగా నిలుస్తుండగా సంఘాలను మరింత పటిష్టం చేసేందుకు సెర్ప్ ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు.ఇదివరకు ఒక్కో పథకం ఒక్కో యాప్లో నమోదు చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ గ్రామీణ జీవనోపా దుల మిషన్(ఎన్ఆర్ఎ ల్ఎం) ఆధ్వర్యంలో లోకోస్ అనే కొత్త యాప్ మే నుంచి అందుబాటులోకి వస్తుంది అన్నారు.దీనివల్ల సంఘాలు,సభ్యులకు సంబంధించిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు.ఇదివరకు వేర్వేరు యాప్లో నమోదు చేయడం ద్వారా వాటిని సేకరించేందుకు సమయం పట్టేది అన్నారు.కానీ లోకోస్ యాప్తో అలాంటి సమస్య ఉండదన్నారు.పైగా వ్యక్తిగతంగా యాప్లో వివరాలను చూసుకునే అవకాశం ఉంటుందని ఆయన వివరించారు.ఇకపై మొబైల్ బుక్ కీపింగ్ స్థానంలో లోగోస్ యాప్ ద్వారా డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న బ్యాంకు లింకేజీ, శ్రీనిధి,గ్రామ సంఘాల సంబంధించిన రుణాలు వంటి ఆర్థిక లావాదేవీలకు సంబం ధించిన వివరాలని నమోదు చేయాల్సి ఉందన్నారు.ఇది సెంటర్ సర్వర్ ద్వారా పనిచేస్తుందన్నారు.డ్వాక్రా సంఘాల నిర్వహణ పూర్తిగా లోగోస్ యాప్ ద్వారా అప్డేట్ చేయాల్సినట్టు ఆయన సూచించారు.దీనిపై సంఘమిత్రలు అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో వెలుగు కోఆర్డినేటర్లు పురుషోత్తం, పుల్లయ్య, మంగయ్య,పలువురు సంఘమిత్రలు పాల్గొన్నారు.

సూర్య ప్రభ వాహనం పై అళఘునాథ స్వామి

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని శ్రీ అళఘునాథ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి అర్చకులు ప్రత్యేక పూజలు బలిహరణ నిర్వహించారు స్వామివారు సూర్య ప్రభ వాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు. పట్టణ పురవీధుల్లో గ్రామోత్సవం సాగింది భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉత్సాహంగా పది పరీక్షలకు హాజరు

విశాలాంధ్ర – పెనుమూరు: మండలంలోని పెనుమూరు ఉగ్రనం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు పదవ తరగతి పరీక్షలకు విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే పాఠశాల యందు ఉత్సాహంగా కనపడ్డారు గతంలో కంటే కూడా ఈసారి విద్యార్థులు చాలా కోలాహలంగా ఉత్సాహంగా పరీక్షల హాజరయ్యారన ఉపాధ్యాయులు తెలిపారు. గతంలో కరోనా కారణంగా విద్యార్థులకు పాటల బోధించడంలో ఆలస్యమైందన్నారు ఈ సంవత్సరం ఎటువంటి ఆటంకాలు లేకుండా పాఠశాల మిరిరామంగా కొనసాగే అన్నారు. కావున ఈ సంవత్సరం పరీక్ష ఫలితాలు కూడా చాలా బాగా వస్తాయని ఇస్తున్నామన్నారు.

ఇంటర్ పరీక్షలకు 1,033 మంది హాజరు

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : తిరుపతి జిల్లాలో నేడు జరుగుతున్న ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయని, పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 1,033 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీ.వి.ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి జిల్లా వ్యాప్తంగా 01 జనరల్, 12 ఒకేషనల్, 01 జనరల్ బ్రిడ్జి కోర్స్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కెపబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్ - 1, లాజిక్ పేపర్ - 1, బ్రిడ్జి కోర్స్ మాథ్స్ పేపర్ - 1, ఒకేషనల్ పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు జనరల్ 41 మంది, ఒకేషనల్లో 1,070, బ్రిడ్జి కోర్స్ 47 మంది మొత్తం 1158 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 0, ఒకేషనల్లో 124 మంది, బ్రిడ్జి కోర్స్ 1 మొత్తం 125 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ ఆ ప్రకటనలో తెలిపారు.

చిత్తూరులో ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ను ఏర్పాటు చేయాలి

ఇంచార్జ్ కలెక్టర్కు సిపిఐ వినతి

విశాలాంధ్ర –చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ కోచింగ్ కోసం ప్రత్యేకంగా ఉచిత డీఎస్సీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు తో పాటు పలువురు అభ్యర్థులు సోమవారం జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి గతంలో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీలో ఉచితంగా శిక్షణ ఇస్తామని ఇందుకుగాను ప్రతి జిల్లా కేంద్రంలో ప్రత్యేక కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, అయితే చిత్తూరు నగరంలో ఇంతవరకు అలాంటి కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయకపోవడంతో అనేకమంది ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతీ యువకులు ఇబ్బందులకు లోనవుతున్నారని, వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు చిత్తూరులో ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

పదో తరగతి పరీక్ష వేళ ఆందోళన పడొద్దు

– ఎస్సై విశ్వనాథ్ నాయుడు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని ఎస్సై విశ్వనాథ నాయుడు కోరారు తెలిపారు.కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పరీక్షా కేంద్రాలను ఎస్సై విశ్వనాథ నాయుడు తన పోలీసు బృందంతో పరిసరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పరీక్ష రాసే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందు చేరుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులు, స్నేహితులు, అల్లరి మూకలు గుంపులు గుంపులుగా ఉండకూడదన్నారు. పరీక్షా కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు, పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు, పరీక్షలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు వెల్లడిం చారు. పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీసు సిబ్బందితో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పరీక్షలు కేంద్రం పరిసరాల చుట్టూ మహిళా పోలీసులకు పోలీసులు సూచనలు సలహాలు అందించారు పరీక్షలు ప్రశాంతంగా జరిగే విధంగా ప్రజలు సహకరించాలని తెలిపారు.

వేసవి తాపం... సేవా భావం

– విద్యార్థులకు శీతలపానీయం పంపిణీ

– అలుపెరగని డాక్టర్ కోటేశ్వరబాబు సేవలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: మార్చి నెల ప్రారంభం అప్పుడే భానుడి ప్రతాపంతో భగ భగ మండుతున్న ఎండలు.. విద్యార్థులకు ఒంటి పూట బడులు. వేసవి తాపం తాళలేని పరిస్థితి. ఈ పరిస్థితిని గుర్తించి విద్యార్థులకు శీతలపానియాలు పంపిణీ చేయాలని నిశ్చయించుకున్నారు. ఇలా సంఘ సేవకులు, ఆంధ్ర శ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ యల్లం పాటి కోటేశ్వరబాబు అలుపెరని సేవలు కొనసాగిస్తున్నారు. శ్రీకాళహస్తిలో సోమవారం పలు ప్రభుత్వ పాఠశాలల్లోని ఒకటి నుండి 5వ తరగతి చదివే విద్యార్థులకు వైద్యుల సలహా మేరకు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అనుమతితో యాపిల్, ఆరంజ్, ఓఆర్ఎస్ పానియాల ప్యాకెట్లు మరియు బిస్కెట్లు,పంపిణీ చేశారు. లోబావి గిరిజన కాలనీ, ముంద్ద పూడి గిరిజన కాలనీ, అక్కుర్తి ఎస్టీ కాలనీ, మంగళపూరి, వేలవేడు, పోలీ గ్రామాల్లోని పాఠశాలల్లో గల మొత్తం 216 మంది విద్యార్థులకు ఈ పంపిణీ జరిగింది. ఇటీవలనే నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 1386 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందించారు. తాజాగా ఒంటి పూట బడులతో మిట్ట మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లే విద్యార్థులు వేసవి తాపంతో వడదెబ్బలకు గురికాకుండా ఉండాలనే లక్ష్యంతో ఈ శీతలపానియాల ప్యాకెట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని రెండు వేల మంది విద్యార్థులకు అందించాలని లక్ష్యంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అందులో భాగంగా నేడు 216 మంది విద్యార్థులకు అందజేయడం జరిగిందని ఈ శీతలపానియాల పంపిణీ కార్యక్రమం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతుందని ఈ సందర్భంగా కోటేశ్వరబాబు స్పష్టం చేశారు. విద్యాభ్యాసానికే కాదు వారి ఆరోగ్యానికి కూడా తన వంతు సహకారం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. హృదయంలోని కరుణా భావాలు ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి కారణ భూతంగా తెలిపారు. ఇదిలా ఉంటే.. అలుపెరగని కోటేశ్వర బాబు సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదోవ తరగతి పరీక్షలకు నిర్వ హించారు. ఈ పాఠశాలలో 306 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించ దానికి రెండు కేంద్రాలుగా ఏర్పాటు చేశారు' ఏ'కేంద్రం చీఫ్ రూపేష్ కుమార్, 'బి ' కేంద్రానికి చీఫ్ గిరిజ, డిపార్ట్మెంటల్ అధికారి శ్రీనివాసులు, ఆదిశేషయ్య లు పరీక్షలు నిర్వహించారు ఈ పరీక్షలకు 12 మంది విద్యార్థులు పరీక్షకు గైరహాజరయ్యారు. పరీక్షల్లో భాగంగా 'ఏ' కేంద్రంలో 165 మందికి గాను ఏడు మంది' బి' కేంద్రంలో పరీక్షలు 141 విద్యా ర్థులకు గాను 5 మంది పరీక్షకు హాజరు కాలేదు. ఈ పరీక్షా కేంద్రంలోని ప్రత్యేక ప్రతిభావంతులకు 5 మందికి పరీక్షకు హాజరయ్యారు. రెండోవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రమణ్యం పరీక్షా కేంద్రంలోని అధికారుల తో భద్రత చర్యలు సూచనలు సలహాలు అందించారు.

ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం

16 మంది విద్యార్థులు ఆబ్సెంట్

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలంలో సోమవారం ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు ప్రారంభమ య్యాయి. మొదటి రోజు కావడంతో విద్యార్థులు ఉదయం 8 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు.మండలంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రధానంగా 1059 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావలసిందిగా 1043 మంది విద్యార్థులు హాజరయ్యారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యల మధ్య పరీక్షలను నిర్వహించారు.

వడదెబ్బపై అవగాహన

విశాలాంధ్ర – చిత్తూరు : రామకుప్పం మండల పరిధిలోని విజలాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి పూజిత ఆధ్వర్యంలో వడదెబ్బ నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సోమవారం ఆమె మాట్లాడుతూ ఎండలు విపరీతంగా పెరిగి పోతున్నందున వృద్ధులు పిల్లలు మహిళలు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ తిరగరాదని శరీరంలోని లవణాలు చెమట రూపంలో బయటకు వెళ్లిపోవడంతో శరీర ఉష్ణోగ్రత పెరగడం వల్ల నీరసం వహించి స్పృహ కోల్పోయే ప్రమాదం ఉందని ఇలాంటి పరిస్థితుల్లో వెంటనే మజ్జిగ టెంకాయ నీరు మరియు ఓఆర్ఎస్ తదితర ద్రవ పదార్థాలు తీసుకోవడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతుందని అలాంటి పరిస్థితుల్లో వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు మరియు ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలకు 425 మంద విద్యార్థులు హాజరు

విశాలాంధ్ర – కార్వేటినగరం : సోమవారం మండలంలోని కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు పదవ పరీక్షలు ప్రారంభమైందని మండల విద్యాశాఖ అధికారి ఏం.విజయ్ కుమార్ తెలియజేశారు. మండలంలోని 430 మంది విద్యార్థులు కాను 425 మంది విద్యార్థులురాసినట్లు తెలియజేశారు. కేవలం 5 మంది మాత్రమే గైర్ హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మౌలిక వసతులు త్రాగునీరు విద్యుత్, మరుగు దొడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

పటిష్ట భద్రతతో ప్రశాంత వాతావరణంలో 10 పరీక్షలు

విశాలాంధ్ర – గుడిపాల : మండలంలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసింది మండలంలో మూడు సెంటర్ల నందు విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు నిర్వహించగా నరహరిపేట జడ్పీ హైస్కూల్ నందు 145 మంది విద్యార్థులకు గాను 144 మంది బొమ్మసముద్రం హైస్కూల్ నందు 60 మందికి గాను 60 అదేవిధంగా కమ్మ తిమ్మపల్లి హైస్కూల్ నందు 69 మందికి గాను 69 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈఓ గణపతి తెలిపారు ఈ సందర్భంగా నరహరి పేట జడ్పి ఉన్నత పాఠశాల నందు పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ జయంతి తనిఖీ చేశారు పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయ దానికి ఎస్సై రామ్మోహన్ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బాబు నాయుడు ఎగ్జామ్ చీఫ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్త కన్నప్ప ఆటో స్టాండ్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఊరంధురు నేషనల్ హైవే బైపాస్‌లో భక్తకన్నప్ప ఆటో స్టాండ్ ను ఏఐటియూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు జనమాల గురవయ్య చేతుల మీదగా సోమవారం ప్రారంభోత్సవం జరిగింది. ఈ సందర్భంగా జనమాల గురవయ్య మాట్లాడుతూ నేషనల్ హైవే పడిన తర్వాత శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం కి వచ్చేటటువంటి యాత్రికులకు అర్ధరాత్రిలో బయట నుండి బైపాస్ లో దిగే ప్రయాణికులకు వారిని పట్టణానికి చేర్చేందుకు వీలుగా ఈ స్టాండ్ ఉపయోగపడుతుందన్నారు. ఆటోలను నడిపే డ్రైవర్లకు లైసెన్సులు, ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్స్ కంపల్సరీ ఉండాలని ఆటో డ్రైవర్లను కోరారు. ఎన్నికల ముందు నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చాలని, వీరికి బ్యాంకుల నుండి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు మురళి, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు చారుశీల, వీధివిక్రయదారుల జిల్లా అధ్యక్షుడు జనార్దన్, బాబు భక్తకన్నప్ప ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు మునికృష్ణ, తమీమ్, ధర్మేంద్ర, ఎస్.కె జుమ్మేష, ఉదయ్ కుమార్ యాదవ్, సుబ్రహ్మణ్యం సంతోష్ కుమార్ మా భాష, వాసు, రవి, అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

దొంగతనం కేసులో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర – గంగవరం : మండలంలోని గండ్రజుపల్లి పా రేశ్రామిక వాడాలో జరిగిన చోర్లో నిందుతుని అరెస్టు చేసినట్లు సీఐ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం మండలంలోని నాలాతుమ్మ పల్లి గ్రామా నికి చెందిన శివ 36వ్యక్తిని అరెస్టు చేసి అతనివద్ద నుండి రూపా యలు 560కవరీ చేసినట్టు పోలీసులు తెలిపారు.

పిజిఆర్ఎస్‌కు వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించాలి: జిల్లా ఇంచార్జ్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాధరి వివిద శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయంలోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి.విద్యాధరి డి ఆర్ ఓ కె. మోహన్ కుమార్, చిత్తూరు ఆర్ డి ఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టరులు విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ.పి జి ఆర్ ఎస్ అర్జీల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికారులు పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాదానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని, ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణాలను వివరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిద శాఖలకు సంబందించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైమరీ హెల్త్ సెంటర్ల మౌళిక సదుపాయాల కల్పనకు కృషి

– టిడిపి పట్టణ అధ్యక్షులు విజయ్‌కుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి చొరవతో కావలసిన నిధులు సేకరించి కావలసిన సదుపాయాలను సమకూరుస్తామని టిడిపి పట్టణ అధ్యక్షెఉలు విజయ్‌కుమార్ తెలిపారు. ప్రైమరీ హెల్త్ సెంటర్లకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రైమరీ హెల్త్ సెంటర్ల డాక్టర్‌లు కోరారు. సోమవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు ఏర్పాటుచేసిన హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యక్రమం నందు పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ ప్రైమరీ హెల్త్ సెంటర్లకు సంబంధించిన డాక్టర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రైమరీ హెల్త్ సెంటర్ లు నందు మౌలిక సదుపాయాలు కల్పించాలని డాక్టర్లు కోరారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ల గురించి శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడారని, ప్రత్యేకమైన నిధులతో శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ లకు కావలసిన నిధులు సేకరించి కావలసిన సదుపాయాలను సమకూరుస్తామని తెలియజేశారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు అత్యవసర పనులకు పట్టణములోని ప్రతి ప్రైమరీ హెల్త్ సెంటర్ కు 10,000 రూపాయలు చొప్పున పట్టణంలోని 3 పీహెచ్ సి సెంటర్లకు 30,000 రూపాయలు ఆర్థిక సహాయం పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, పీహెచ్సీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

23న ఉగాది కవి సమ్మేళనం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలోని భాష, సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఏడాది విశ్వావసు ఉగాది వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.ఇందులో భాగంగా మార్చి 23వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు బైరాగి పట్టెడలోని చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఉగాది "కవి సమ్మేళనం" జరుగు తుందని తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సాకం నాగరాజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆసక్తి కలిగిన కవులు ఈ కార్యక్రమంలో నేరుగా పాల్గొని తమ కవితలను వినిపించవలసిందిగా అహ్వానిస్తున్నాము.కవితలు వివాద రహితంగా, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉండకూడదు. కవిత 20 పంక్తులకు మించకుండా ఉండాలి. కవులు తమ ఇటీవల రాసిన స్వంత రచనలైన వచన కవిత, పద్యం, గేయం ఏదైనా చదవవచ్చు.ఆ రోజు చదివే కవితలలో నుంచి ఐదు ఉత్తమ కవితలను ఎంపిక చేసి 28వ తేదీ జరిగే ఉగాది వేడుకలలో సంబంధిత కవులను సత్కరించడం జరుగుతుందంటూ ఈ ఉగాది వేడుకలు ఉగాది వేడుకల నిర్వహణ బృందం ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

"అగ్రిగోల్డ్ బాధితుల కన్నీటి పాదయాత్ర "

విశాలాంధ్ర - తిరుపతి : అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఛలో విజయవాడ కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం గాంధమనేని శివయ్య భవన్ ప్రాంగణములో జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లం కొండ శ్రీనివాస్, బండి చలపతి,ఉదయకుమార్, రామకృష్ణ, చంద్ర య్య, భాష తదితర ముఖ్యులు పాల్గొన్నారు. బెల్లం కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పుడు పరిష్కరిస్తామని మేనిఫెస్టోలో పెట్టి హామీఇచ్చారు. హామీని వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. ప్రతి ఒక్క భాధితుడు ఛలో విజయవాడ కార్యక్రమానికి వచ్చి విజయ వంతం చేయాలని కోరారు.

జిల్లాలో పలువురు తాసిల్దార్‌లు బదిలీ

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో ఏడు మంది తాసిల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరి ఉత్తర్వులు జారీ చేశారు, రామకు ప్పంలో తాసిల్దార్‌గా ఉన్న కే.బాబును వెదురుకుప్పనికి, విజయపురం లో విధులు నిర్వహిస్తున్న మాధవరావును గంగవరానికి, పూతలప ట్టులో తాసిల్దార్‌గా ఉన్న గుర్రప్పను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, శాంతిపురం తాసిల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న కౌ లేషను రామకు ప్పనికి, వెదురుకుప్పంలో ఉన్న రమేష్ బాబును పూతలపట్టుకు, చిత్తూ రు డిఎస్ ఓ ఆఫీస్‌లో ఉన్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని బైరెడ్డిపల్లికి, కుప్పం ఆర్డీవో ఆఫీస్‌లో ఉన్న ప్రసన్నకుమార్ ను శాంతిపురం తాసిల్దార్‌గా నియమిస్తూ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

సహచర ఎమ్మెల్యేలతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల ఆటవిడుపు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఆటవిడుపుగా సహచర ఎమ్మెల్యేలతో కలిసి క్రీడలలో పాల్గొన్నారు. అసెంబ్లీ అనంతరం విజయవాడలోని క్రికెట్ స్టేడియం నందు సహచర ఎమ్మెల్యేలతో కలిసి క్రీడలలో బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఎప్పుడు ప్రజా సేవలో బిజీ బిజీగా గడిపే ఎమ్మెల్యేలు సైతం కొంచెం సేపు టెన్నిస్ ఆడుతూ అందరినీ అలరించారు. బిజీ బిజీగా గడిపే ప్రతి ఒక్కరూ కొంచెం సమయం కేటాయించి క్రీడలలో పాల్గొనడం వలన శారీరక ఉల్లాసంతోపాటు మానసిక ఆనందం కలుగుతుందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల తెలిపారు.

హమీదాఖాన్‌ను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని భాషా బీడీ యజమాని హమీద్ ఖాన్ కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం అందుకున్న రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి సోమవారం హమీద్ ఖాన్ నివాసంలో కలసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా తాను రాజకీయ ఆరంగేట్రం చేయడానికి హమీద్ ఖాన్ తండ్రి సుభాన్‌ఖాన్ అన్ని విధాల అండగా నిలిచారని, అలాగే సమితి అధ్యక్షుడిగా గెలుపొం దడానికి సుభాన్‌ఖాన్ కుటుంబం అన్నివిదాల సహాయ సహకారం అందించిందన్నారు. అలాగే తనకు అన్ని విధాల చేదోడుగా ఉంటున్న సుభాన్ ఖాన్ కుమారుడు హమీద్ ఖాన్ తనకు సోదరుడితో సమానమని చెప్పారు. ఆ కుటుంబానికి నేను ఎప్పుడూ రుణపడి ఉంటానని పేర్కొన్నారు. మంచికి మారు పేరుగా సుభాన్ ఖాన్ కుటుంబం నిలుస్తోందని పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ సీఎం వెంట మండల కన్వీనర్ శేఖర్‌రాజు, సర్పంచ్ ధనంజ యవర్మ, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చందురాజు, ఉప సర్పంచ్ శేషాద్రి. తౌఖీరాఖాన్, రఫీ, గిరిజ, మోహనమ్మ, సుమతి. మోహనకుమారి, అంబిక, అరుణ, రవిరెడ్డి, శివప్ర కాష్, శ్రీనివాసులురెడ్డి, దామురెడ్డి, వెంకటరత్నం, పలువురు పాల్గొన్నారు.

ఆచార్య దస్తగిరి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర - తిరుపతి : శీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని హిందీ విభాగం విశ్రాం త ఆచార్యులు ఆచార్య దస్తగిరి మరణం పట్ల ఆ విభాగంలో సోమవారం సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ఆచార్య నారాయణ మాట్లాడుతూ హిందీ విభాగంలో ఆచార్య దస్తగిరి సేవలు చిరస్మరణీయమని అన్నారు. 1975 సంవత్సరంలో ఆయన హిందీ విభాగంలో ఆచార్యులుగా చేరి 2005 సంవత్సరంలో పదవి విరమణ పొందారన్నారు. విభాగంలో విభాగాధిపతిగా, బివోఎస్ చైర్పర్సన్ గా వర్సిటీలోని ఇతర కీలక పదవులలో తన సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ప్రకాష్, డాక్టర్ మనోజ్ కుమార్, డాక్టర్ సుజాత, డాక్టర్ నరసింహులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిఎంఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆరణి

విశాలాంధ్ర - తిరుపతి : నగరానికి చెందిన ముగ్గరికి సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల్ని లబ్దిదారు లకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం ఉదయం తన నివాసంలో అందచేశారు. ఎర్రమిట్టకు చెందిన ఆళ్ల రాజ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నారు. ఈయనకు ఏడు లక్షల రూపాయలు మంజూరు కాగా ఆళ్ల రాజ సతీమణి సుగణకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెక్ అందించారు. అలాగే ఆటోనగర్‌కు చెందిన కిరణ్ కుమార్ లివర్ క్యాన్సర్ తో బాధపడుతుండగా ఆయనకు రెండు లక్షలా ఐదు వేల రూపాయలు మంజూరు కాగా ఆయనకు చెక్కును ఎమ్మెల్యే అందచేశారు. అలాగే శ్రావణ్ కుమార్ కు యాభై ఆరు వేలు చెక్కును ఎమ్మెల్యే అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు మహేష్ యాదవ్, బాబ్జీ, సాయి, రూపేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా టెన్త్ పబ్లిక్ పరీక్షలు

- పలు కేంద్రాలను పరిశీలించిన ఇన్చార్జి కలెక్టర్

విశాలాంధ్ర- చిత్తూరు: జిల్లాలో సోమవారం ప్రారంభమైన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. జిల్లా వ్యాప్తంగా 118 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. సోమవారం పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో ప్రతి కేంద్రం వద్ద విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రుల తో సందడిగా వాతావరణం నెలకొంది. జిల్లా ఇన్చార్జి కలెక్టర్ విద్యాధరి జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో పలు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఆ కేంద్రాల వద్ద తాగునీరు విద్యుత్ సదుపాయం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా 20746 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కావలసి ఉండగా 856 మంది గైర్హాజరయ్యారు. పలు పరీక్షా కేంద్రాలను సిట్టింగ్ ఫ్లయింగ్ స్క్వాడ్లు తనిఖీ చేశాయి. సోమవారం జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి.

శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల జూన్ నెల కోటా విడుదల

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల జూన్ నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మార్చి 18 నుండి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు మంజూరవుతాయి. మార్చి 21న ఆర్జిత సేవా టికెట్ల విడుదల కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల జూన్ నెల కోటాను మార్చి 21న ఉదయం 10 గంటలకు విడుదల చేస్తారు. మార్చి 21న జ్యేష్ఠాభిషేకం టికెట్లు జూన్ 09 నుండి 11వ తేదీ వరకు జరుగనున్న శ్రీవారి జ్యేష్ఠాభిషేకం ఉత్సవంలో పాల్గొనేందుకు టికెట్లను మార్చి 21న ఉదయం 11 గంటలకు భక్తులకు అందుబాటులో ఉంచుతారు. మార్చి 21న వర్చువల్ సేవల కోటా విడుదల వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన జూన్ నెల కోటాను మార్చి 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 22న అంగప్రదక్షిణం టోకెన్లు, జూన్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను మార్చి 22న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన జూన్ నెల ఆన్ లైన్ కోటాను మార్చి 22వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది. వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా జూన్ నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను మార్చి 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల జూన్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మార్చి 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల తిరుమల, తిరుపతిలలో జూన్ నెల గదుల కోటాను మార్చి 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే ఆర్జితసేవలు, టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - పాకాల: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విశ్రాంత ఉద్యోగులు ఇన్చార్జి తహసిల్దార్ సంతోష్ స్వామికి వినతి పత్రం అందజేశారు. 12వ పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేసి ఐ ఆర్ ప్రకటించాలనీ, తమకు రావలసిన డిఆర్ మరియు పిఆర్సి బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. గత పిఆర్సి లో తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ శాతం% అఫ్ పెన్షన్ పూర్వ పద్ధతిలోనే 70 సంవత్సరములకు 10%, 75 సంవత్సరములకు 15% పునరుద్ధించాలని కార్డుపై నగదు రహిత వైద్యాన్ని పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. దీంతోపాటు జనవరి 2024 నుండి ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన ప్రావిడెంట్ ఫండ్, సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ మరింత జాప్యం కాకుండా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పిఆర్ మునిస్వామి కార్యదర్శి కుప్పుస్వామి నాయుడు ,వైస్ ప్రెసిడెంట్ దొరస్వామి నాయుడు , ఎన్ నారాయణరెడ్డి , సభ్యులు కే ఎన్ తులసీరామన్, పి భాస్కరన్, మునెమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్ధారణ, చికిత్స పట్ల అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మార్చి 24వ తేదిన 'ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం' 2025 సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్ నందు ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ బ్యానర్ ను జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణ, చికిత్స గురించి ప్రజలలో అవగాహన తీసుకు రావడం ద్వారా ఈ ప్రాణాంతక వ్యాధిని అంతం చేయవచ్చని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రభుత్వ సంస్థలే కాకుండా ప్రభుత్వేతర సంస్థలు కూడా క్షయ వ్యాధిని అంతం చేయడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో 24 పంచాయతీలను టి.బి ముక్త్ పంచాయతీలుగా గుర్తించడం జరిగిందని, అందులో 2 పంచాయతీలలో గత 2 సంవత్సరాలుగా టీబి కేసులు లేనందున ఆ పంచాయతీలకు వెండి ప్రశంసా పత్రాలు, మిగిలిన పంచాయతీలకు కాంస్య ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవ నినాదమైన 'అవును మనం క్షయ వ్యాధిని అంతం చేయవచ్చు' అనే నినాదాన్ని ప్రజలలోకి తీసుకు వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, డీఎల్ ఏటిఓ డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, రుయా హాస్పిటల్ టిబి సిడి డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సుబ్బారావ్, డాక్టర్ రవిరాజు, డాక్టర్ రాజా ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి సుధారెడ్డిపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు

- వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చరణ్ తేజ పైన కేసు నమోదు
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై కఠినమైన చర్యలు
- సిఐ టి. చిన్న గోవిందు

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి రూరల్ ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి పైన అసత్య ప్రచారాలు చేసిన కేసులో తిరుపతి రూరల్ మండలంలోని పుదిపట్ల కు చెందిన వైసిపి సోషల్ మీడియా కోఆర్డినేటర్ చరణ్ తేజ ను తిరుపతి రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టుకు తరలించారు. చరణ్ తేజ ఉద్దేశపూర్వకంగా చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణిపై తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేశారని ,ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేశారని,గతంలో కూడా చంద్రగిరి ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేశారు. అంతేకాకుండా సోషల్ మీడియాలో ప్రజల మధ్య విభేదాలు, శత్రుత్వాలు పెరగడానికి కారణమయ్యేలా ప్రయత్నించారు వీటన్నిటిమీద పలు కేసులు నమోదయ్యాయి, అందులో భాగంగా తిరుపతి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు,16వ తేదీ రాత్రి 7:30 గంటల ప్రాంతంలో చంద్రగిరి తిరుపతి మధ్య ఉన్న పెట్రోల్ బంక్ వద్ద చరణ్ తేజను అదుపులోకి తీసుకొని సెల్ ఫోన్ స్వాధీనం చేసుకొని విచారణ జరిపి తరవాత అరెస్టు చేసి ముద్దాయిని కోర్టులో హాజరు పరిచారు. ఎం.ఆర్.పల్లి డి.ఎస్.పి బేటపూడి ప్రసాద్, సిఐ టి.చిన్న గోవిందు మీడియా వారితో మాట్లాడుతూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు పోస్టులు పెట్టే వారి పైన కఠినమైన చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించబోయేది లేదని, పార్టీలకు అతీతంగా కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా సోషల్ మీడియా వారికి కొన్ని హెచ్చరికలు జారీ చేశారు.

అలిపిరి పాదాల మండపం శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా అష్ట బంధన మహా సంప్రోక్షణ

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి అలిపిరి పాదాల మండపం వద్ద గల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ గోదా అమ్మవారి ఆలయంలో సోమవారం ఉదయం అష్టబంధన మహా సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సోమవారం ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, మహా పూర్ణాహుతి నిర్వహించారు. ఉదయం 7:30 నుండి 8:30 గంటల వరకు కుంభ ప్రదక్షణ, ఉదయం 9.45 నుండి 10.25 గంటల మధ్య వృషభ లగ్నంలో కళావాహనము అక్షతారోహణం మహా సంప్రోక్షణ నిర్వహించారు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు "బాలాలయం" సంప్రోక్షణ నిర్వహించిన విషయం తెలిసిందే. ఇందుకోసం ఆలయంలోని ముఖ మండపంలో నమూనా ఆలయం ఏర్పాటు చేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, రుత్వికులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వైసీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్లా అధ్యక్షుడిగా పటాన్ ఫరీద్ నియామకం



విశాలాంధ్ర - తిరుపతి: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమితులైన పటాన్ ఫరీద్ తన అనుచరులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా బియ్యపు మధుసూదన్ రెడ్డి గారికి సాలువ కప్పి, భారీ గజమాల వేసి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం పటాన్ ఫరీద్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్ష పదవిని ఇచ్చిన బియ్యపు మధుసూదన్ రెడ్డి గారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మైనార్టీల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, షేక్ సిరాజ్ భాష, మహమ్మద్ భాష (గోరా), చాంద్ భాషా, ఫజల్, ఆరిఫ్, అస్లాం, బావాజీ, జమాల్ బాషా, షర్మిల రాగూర్, మహబూబ్ బాషా, కాలేషా, మీర్జాన్, అల్తాఫ్, బాబు, షాకీర్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదలైన పది పరీక్షలు

విశాలాంధ్ర- పీలేరు: 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. పీలేరు మండల పరిధిలో ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నాలుగు గురుకుల విద్యాలయాలు, 11 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థుల కోసం 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో ఏడు పరీక్షా కేంద్రాలు పీలేరు పట్టణంలో ఏర్పాటు చేయగా మరో రెండు పరీక్ష కేంద్రాలు మండల పరిధిలోని తలుపుల, రేగళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పీలేరు పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో రెండు పరీక్షా కేంద్రాలను ప్రైవేటు విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన మొత్తం 1509 మంది విద్యార్థులకు గాను 1500 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక సీఐ యుగంధర్ 144 సెక్షన్ విధించి, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

జనసేన పార్టీకి సరైన గుర్తింపు ఇవ్వాలి

విశాలాంధ్ర- పీలేరు: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా, జనసేనకు సరైన గుర్తింపు లేకపోవడంపై పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంలో జనసేన భాగస్వామ్యమా, లేక ప్రతిపక్షమా అనే సందేహాలు పార్టీ కార్యకర్తల్లో నెలకొన్నాయని ఆయన అన్నారు. కూటమిలో భాగస్వామ్య పార్టీగా ఉన్నా, జనసేనను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ పనులు, కాంట్రాక్టులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన కార్యకర్తలకు సమాచారం ఇవ్వడం లేదని పవన్ కుమార్ తెలిపారు. ఈ విషయాలపై ప్రభుత్వ అధికారులు కూడా స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు.కూటమిలో భాగమైన జనసేనకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కుమార్ డిమాండ్ చేశారు.అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందించి, జనసేనకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులకు, టీడీపీ నాయకులకు జనసేన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కమిషనర్‌కి మెమోరాండం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరి ఏఐవై ఎఫ్ ఆధ్వర్యంలోని 20 వార్డు నాగులగుంట పాలెంలో మురికి కాల్వల్లోని చెత్తాచెదారం తీయక పోవడం వల్ల విపరీతమైన దుర్వాసన మరియు దోమలు బెడద పెరిగాయని వెంటనే ఆ చెత్తని తొలగించి ఆ కాలువల పైన మూత వేయాల్సిందిగా వెంకటగిరి ఏఐవైఎఫ్ సమితి మున్సిపల్ కమిషనర్ మెమోరాండం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఏఐవైఎఫ్ అధ్యక్షుడు ఏ.సాయికుమార్, ఎస్.చందు, కె.లోకేష్, బి.అజయ్, గురుపవన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా..

- ఐదు లక్షల ప్రమాదబీమా

విశాలాంధ్ర - పుత్తూరు: రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్, పుత్తూరు మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య.పుత్తూరు రూరల్ మండలం 2025-26 సంవత్సరాలకు సంబంధించిన సభ్యత్వకార్డులను మండలంలోని గ్రామ పంచాయతీలకు డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ప్రమాదబీమా కల్పించిన మొట్టమొదటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. రూరల్ మండలం లోని ప్రతి గ్రామపంచాయతీలోని కార్యకర్తలకు సభ్యత్వ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల టీడీపీ ప్రధానకార్యదర్శి ఏ.బాలాజీ, రూరల్ మండల మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, టీడీపీ నాయకులు సుధాకర్ నాయుడు, మగేష్, ఈశ్వర్, వెంకటేష్, అమర్నాథ్, సుబ్బు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు త్వరగా రుణాలు మంజూరు చేయండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి కార్పొరేషన్: సబ్సిడీ రుణాలకు ఎంపికైన వారికి త్వరగా రుణాలు మంజూరు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య బ్యాంకర్లను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బ్యాంకర్లతో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూ లు నిర్వహించినా ఎందుకు మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు. 1:2 నిష్పత్తిలో లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా కెనరా బ్యాంక్, యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి వద్ద రుణాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలించి త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, ఎల్.డి.ఎం.విశ్వనాథ్ రెడ్డి, సి.ఎం.ఎం. కృష్ణవేణి, సోము, బ్యాంకర్లను పాల్గొన్నారు.

తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం

- తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను కోరిన సుధా రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి రూరల్: తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన సోమవారం సాయంత్రం అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు.గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అనేక అక్రమాలు, దౌర్జన్యాలు,దందాలు జరిగాయని దానికి అప్పటి అధికారులు కూడా సహకరించారని ఆమె తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు నమోదు ప్రక్రియ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జరిగిందని మండిపడ్డారు. గత వైసీపీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు మరిచి అడ్డదారిలో అందలం ఎక్కాలనే ఉద్దేశంతోనే విపరీతంగా దొంగ ఓట్లను చేర్చారని ఆమె దుయ్యబట్టారు. జీరో డోర్ నెంబర్ నుంచి మొదలై చనిపోయిన వారిపై కూడా నకిలీ ఓట్లను నమోదు చేయించిన ప్రక్రియ ఒక్క చెవిరెడ్డికే దక్కుతుందని అన్నారు.గత వైసీపీ పాలనలో నిరుద్యోగుల ఓట్లు,బదిలీ పై వెళ్లిన ఉద్యోగులు,ఇల్లు మారిన కుటుంబాలు ,ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులపై కూడా నకిలీ ఓట్లను నమోదు చేయించిన ఘనత చెవిరెడ్డికి దక్కుతుందని దీనిపై గత వైసీపీ పాలనలోనే మా కుటుంబం ప్రాణాలకు తెగించి పోరాడిందని,మాతో పాటుగా, కూటమి ప్రభుత్వ నాయకులు ఆధారాలతో సహా అధికారులకు ఇచ్చినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి ఇలాంటి దొంగ ఓట్లను త్వరితగతంగా తీసేసి తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

చేనేత, మరమగ్గ కార్మికులకు ఉచిత విద్యుత్‌కు కాబినెట్ ఆమోదం

విశాలాంధ్ర - పుత్తూరు: రాష్ట్రం లోని చేనేత కార్మికులకు 200యూనిట్లు, పవర్ లూమ్స్‌కు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఏపి కాబినెట్ ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేసి, ప్రభుత్వంకు నగరి నియోజకవర్గం చేనేత, మరమ్మగ్గ కార్మికులు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లు నుండి ఎదురుచూస్తున్న నగరి, పుత్తూరు లోని చేనేత, మరమగ్గ కార్మికుల కల నెరవేర్చిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకు దక్కిందని తెలిపారు. చేనేతలకు ఉచిత విద్యుత్ పై గతంలోనే స్వర్గీయ గాలి ముద్దుకృష్ణమ నాయుడు చంద్రబాబు దృష్టికి తెచ్చారని, తాను గత ఎన్నికల సందర్భంగా చంద్రబాబు గారికి తెలియజేసి హామీ ఇప్పించడం జరిగిందని భాను ప్రకాష్ తెలిపారు.. ఇచ్చిన మాట ప్రకారం నేడు నారా చంద్రబాబు నాయుడు ఉచిత విద్యుత్ అమలు చేస్తుండడం చేనేత, పవర్ లూమ్ కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, కూటమి ప్రభుత్వంకు ధన్యవాదములు తెలిపారు.

పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భ ధారణపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ కి చెందిన నక్కబాలేపల్లి గ్రామంలో పశు వర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో సోమ వారం పశువుల వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుప్రతిష్టాత్మంగా చేపట్టిన గోకుల్ మిషన్ కార్యక్రమం ద్వారా పశువులకు లింగ నిర్ధారణ వీర్యం కృత్రిమ గర్భధారణ తదితర అంశాలపై పాడి రైతులకు ప్యాయిదూడ పుట్టించుకు నేందుకు లింగ నిర్ధా రణ చేసి వీర్యాన్ని 1300 విలువ చేస్తుంద న్నారు అదేవిధంగా మండల పరిధి లోని పాడి రైతులు ఈ సేవ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు ఉచితంగా అందించడం జరుగుతుంద ని రైతులకు ఇంటి వద్దకే ఈ కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగు తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు కార్యక్రమం లో పశు వైద్యులు మొహియుద్దీన్, మరియు టిడిపి నేతలు రమేష్ రెడ్డి, మురళీమోహన్, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

- పరీక్షలు పక్కాగా రాయాలి
- వైసీపీ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్

విశాలాంధ్ర - పుత్తూరు: నారాయణ వనం సత్యవేడు నియోజకవర్గంలో ఏడు మండలాల్లో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు అందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్య దర్శి టి. రాకేష్ కిరణ్ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. అనగా సోమవారం పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రానికి వెళ్లే విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో తమ హాల్ టికెట్‌ను చూపించి ఉచితంగా ప్రయాణించవచ్చని ఆయన వెల్లడించారు.విద్యార్థులు ఏడాది పాటు చదివిన విషయాలను పరీక్షల్లో చక్కగా రాయాలని, ప్రతి ఒక్క విద్యార్థి ప్రథమ స్థానంలో ఉత్తీర్ణత సాధించాలని ఉమ్మడి జిల్లా క్రియా శీల కార్యదర్శి టి రాకేష్ కిరణ్ ఆకాంక్షించారు. పేదరికాన్ని రూపుమాపే ఏకైక ఆయుధం చదువు ఒక్కటే అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

మద్యం షాపు తొలగించాలంటూ కలెక్టరేట్‌లో వినతి పత్రం

విశాలాంధ్ర - తడ: మండల కేంద్రమైన తడ దళిత వాడ సమీపం లో ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని తడ దళిత వాడ గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కార్యాలయం లో జాయింట్ కలెక్టర్ సుభం భాన్సాల్,దేవేంద్ర లకు వినతి పత్రం అందజేశారు. తడ గ్రామ సమీపం లోని దళిత వాడ వద్ద గతనెల మద్యంషాపు ప్రారంభించారని ఆ మద్యంషాపు జనావాసాలకు సమీపంలో ఏర్పాటు చేయడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బం దులు గురవుతున్నామని అని మద్యం షాపు ను తొలగించాలని గ్రామ ప్రజలు యువకులు వినతిపత్రం అందజేశారు. సానుకూ లంగా స్పందించి అధికారులు మద్యం షాపు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

వెదురు పెంపకాన్ని ప్రోత్సహించాలి

- చిత్తూరుడి ఆర్‌డిఏ పీడీ శ్రీదేవి

విశాలాంధ్ర - చిత్తూరు: వెదురు పెంపకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ పంట ద్వారా అనేక లాభాలు సమకూరే అవకాశాలు ఉన్నాయని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి తెలిపారు. సోమవారం చిత్తూరులోని టిటిడిసిలో వెదురు పెంపకం పై చిత్తూరు ప్రకాశం తిరుపతి అన్నమయ్య నంద్యాల జిల్లా లకుసంబంధించి ఎంపిక చేసిన ఏపీఎంలు, సిసిలతో రెండు రోజు లు పాటు జరిగే వర్క్ షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ నేడు సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన భారతీయ సంస్కృతి సంప్రదాయాల పరంగా వెదురుకు మంచి డిమాండ్ ఉందన్నారు. అతి తక్కువ ఖర్చు తో ఎలాంటి భూమి లోనైనా ఈ పంటను సాగు చేయవచ్చు నీ చెప్పారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వెదురు పెంపకం ద్వారా వస్తుందని, కావున సంఘాల్లోని మహిళా రైతులకు దీనిపై అవగాహన కల్పించి వెదురు పెంపకంపై మక్కువ చూపే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ వెదురు కనుమరుగవుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో దీనికి డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని, పోడు భూముల సైతం ఈ పంట సాగుతుందని తద్వారా ప్రతి సంవత్సరము లక్ష రూపాయలు తగ్గకుండా ఆదాయం వచ్చే అవకాశం ఉన్నాయన్నారు. వర్షాభావ పరిస్థితులను సైతం తట్టుకొని వెదురు పెరుగుతుందన్నారు. ఈ సాగుపై క్షేత్రస్థాయిలో స్వయం సహాయ సంఘాలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ఇండస్ట్రీ ఫౌండేషన్ వారు పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ జేఈ వెంకటరావు, ఇండస్ట్రీ ఫౌండేషన్ శాస్త్రవేత్త లు అశోక్, కుసుమ, అమృత, శ్రీకాంత్‌తో పాటు చిత్తూర్ డిఆర్‌డి, డిపిఎంలు పలువురు ఏపీఎంలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - పాకాల: స్థానిక పట్టణంలోని స్కై లైన్ ఆక్స్ ఫర్డ్ కరస్పాండెంట్ పాలకురు నాగేంద్ర ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీ సాయి డెంటల్ , ఆస్టర్ నారాయణాద్రి, వాసన్ ఐ కేర్ హాస్పిటల్, మనుష్ న్యూట్రిషన్ సెంటర్ వారి వైద్య బృందంతో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో 120 మందికి షుగర్, బీపీ ఈసీజీ, కంటి సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేశారు. వీరిలో నలుగురికి కంటి ఆపరేషన్ చేయాల్సిన అవసరం ఉందని వీరిని చెన్నై తీసుకువెళ్లి ఆపరేషన్ చేయనున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హరిత, కృష్ణ కుమార్, పురుషోత్తం, తేజవతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రజా వేదికకు 250 అర్జీలు

ప్రతి అర్జీకి నాణ్యతగా పరిష్కారం : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పిజిఆర్ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం తిరుపతి జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణలో అన్ని సౌకర్యలు ఏర్పాటు చేసి అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. వీరితో పాటు జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ పాల్గొన్నారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై కలెక్టర్ అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు. కలెక్టర్ తో పాటు డిఆర్ఓ నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరిం చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు సిబ్బంది అందిం చారు. శాఖల వారీగా అర్జీల వివరాలు : రెవెన్యూ -165, వాటర్ రిసోర్స్ -4, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ -8, పోలీస్ శాఖ -17, ఎస్ ఎస్ఎల్ఆర్ -7, ఎక్సైజ్ శాఖ -1, పంచాయతీ రాజ్ -13, సివిల్ సప్లై -6, విద్యా శాఖ -1, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -1, ఎంప్లా య్మెంట్ -2, రూరల్ డెవలెప్మెంట్ -1, ఏపిఎస్ ఆర్టిసి -2, రూరల్ ప్రోవర్టి -4, కాలేజ్ ఎడ్యుకేషన్ -1, ఉన్నత విద్య -1, నేషనల్ హైవేస్ -2, ఏపిఎస్పిడిసిఎల్ -4 , హౌసింగ్ -2, సాంఘిక సంక్షేమ శాఖ -5, గిరిజన సంక్షేమ శాఖ -1,ఐసిడిఎస్ -1, వెరసి మొత్తం 250 విన తులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరూ వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని, పీజీఆర్ఎస్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఆరోవ రోజు నిరాహార దీక్ష - అర్ధనగ్న నిరసన

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్ని రాజ్ నాయకత్వంలో ఇంటి స్థలాల పోరాట రిలే నిరాహార దీక్ష అరోవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా చిన్ని రాజ్ మాట్లాడుతూ గ్రామంలో ఉమ్మడి కుటుంబాలతో జీవితాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వారందరూ వేరు కాపురం తో ఉండాలంటే ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు,ఆర్థనగ్న ప్రదర్శన తో నిర సన చేపట్టారు. కణమనంబేడు రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ లో 252,253,254,ఉన్న భూమి ఆక్రమణకు గురైంది. గ్రామంలో ఉన్న నిరుపేదలకు అర్హులకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని గత మూడు నెలలుగా సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు నిర్లక్ష్య వైఖరితో రిలే నిరాహార దీక్షతో సాధించడానికి సమయం ఇదేనన్నారు. ఇంటి స్థలాలు ఇచ్చేంతవరకు దీక్ష కొనసాగిస్తామన్నారు. అధికారుల స్పందించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భూ పోరాట కమిటీ సభ్యులు చింతపూడి రమణయ్య, ఉచ్చూరు సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

శేషాచలం ఓ జీవ నిధి: వక్తలు

విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశంగా జీవవైవిధ్యం - బయోడైవర్సిటీ చైర్మన్

జీవవైవిధ్య బాధ్యత అటవీ శాఖ తోపాటు ప్రజలు తీసుకోవాలి : డిఎఫ్ఒ

తిరుమలను కాంక్రీట్ జంగిల్గా మార్చొద్దు : వక్తలు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం లో ఏపీ బయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ముఖ్య అతిథిగా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో కో-ఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ యాదవ్, అక్షర ఫౌండేషన్ అధినేత హరిబాబు సంయుక్తంగా నిర్వహిం చిన "శేషాచలం జీవవైవిధ్యం" సదస్సు సోమవారం ఎస్వీయూ సెనట్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవ వైవిధ్యం పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందిం చాలని,దీని కనుగుణంగా ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి కరికులంలో జీవవైవిధ్యం పై పాఠ్యాంశాలు చర్చేందుకు కృషి జరుగుతుందన్నారు. శేషాచలం తాను చిన్నప్పటి నుంచి చూస్తు న్నానని ఇక్కడి ఉన్న వనరులు ప్రత్యేకమైనవని ముఖ్యంగా అంతరించి పోతున్న కొన్ని జీవజాలం శేషాచలం కొండలు ఆవాసంగా ఉన్నాయన్నా రు.అదేవిధంగా ప్రభుత్వం నగరాలలో జీవవైవిధ్య అడవులు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు.ఈ క్రమంలో తిరుపతి నందు జీవవైవిధ్య అడవిని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడామని తెలియజేశారు.జిల్లా అటవీ శాఖ అధికారి వివేక్ మాట్లాడుతూ రాయలసీమలో నీటి వనరులు ఉన్న ఏ ప్రాంతమైన జీవవైవిధ్యంతోపాటు దైవ సన్నిధిగా వెలసిల్లుతున్నదని అలానే శేషాచలం జీవవైవిధ్యానికి ప్రతీక అని, దాని రక్షణ బాధ్యత అటవీ శాఖదే అన్నారు.వర్సిటీ విసి అప్పారావు,రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ జీవవైవిధ్యానికి విశ్వవిద్యాలయ పరంగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా.వెంకట్ నారాయణ మాట్లాడుతూ వర్సిటీ ఆంత్రోపాలజీ విద్యార్థిగా, పరిశోధికుడిగా శేషాచలంలో వైవిధ్య భరితమైన జీవజాతి తో పాటు పురాతన మానవజాతి సంచరించిన ఆనవాళ్లు లభించి ఉన్నాయన్నారు. సామాజికవేత్తలు పి.నవీన్ కుమార్ రెడ్డి,కెఎన్ బాలాజీ,శ్రీవత్స,రమణ తదితరులు మాట్లాడుతూ శేషాచలంలో గల తిరుమలలో వృక్ష సంపదని అటవీ భూములను ధ్వంసం చేసి,నూతన నిర్మాణాల కోసం తిరుమలను కాంక్రీట్ జంగల్గా మార్చొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డా.పత్తిపాటి వివేక్,డా.చంద్ర, ఆచార్య కామాక్షమ్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఆచార్య మునేంద్ర, పూతాని శరత్ బాబు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళలకు మేమున్నాం అనే భరోసా కల్పించే విధంగా ఉండటమే

శక్తి టీం ముఖ్య ఉద్దేశం

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాలు మేరకు తిరుపతి జిల్లా వ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన "శక్తి" టీం బలోపేతం చేసే కార్యక్రమం నిర్వహించాము.ప్రజల వద్దకు శక్తి టీం అనే కార్యక్రమం నిర్మాణాత్మకంగా ఎర్పాటు చేశాము.శక్తి టీం ప్రజల దగ్గరికి తీసుకెళ్లడానికి మన జిల్లాలోని మహిళ పోలీస్ సిబ్బందితో హెడ్ కోటర్స్ లో రెండు టీంలను ఎర్పాటు చేశాము.ఒక్కొక్క టీం లో ఆరు మహిళా పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించే విధంగా చర్యలు తీసుకున్నాం.అంతే కాకుండా ప్రతి సబ్ డివిజన్లో కూడా ఒక్కొక్క శక్తి టీం ఏర్పాటు చేశాము.ఈ రోజు నుంచి వారందరూ విధులు నిర్వహించేటట్లు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగింది.ఈవ్ టీజింగ్, మహిళపై వేధింపు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఇటువంటి విషయాలపై కొంతమంది మహిళలు బయట చెప్పుకోలేకపోవడం అలాంటి పరిస్థితుల్లో శక్తి టీం మహిళా పోలీస్ సిబ్బంది వారి దగ్గరికి వెళ్లడం, వారి దగ్గర మాట్లాడడం, వారి సమస్యలను తెలుసుకోవడం, ఆ సమస్య లను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి వెంటనే సమస్య పరిష్కరించే విధంగా తీసుకొవడం జరుగుతుంది.శక్తి టీం సిబ్బంది అందరూ కూడా విధులు ఎలా నిర్వర్తించాలనే దానిపై దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఇదిలా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ను డిజైన్ చేయడం జరిగింది.శక్తి ఆప్ ను డౌన్లోడ్ చేసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్ళాలని అధికారులు సిబ్బందికి సూచించారు.శక్తి టీంకు కాల్స్ వస్తే వెంటనే పోలీస్ సిబ్బంది వాయువేగంతో విధులు నిర్వర్తిస్తున్నారని ఎస్పీ అన్నారు.శక్తి యాప్ ని ప్రతి ఒక్క మహిళా మొబైల్ లో డౌన్ లోడ్ చేసుకొవాలని ఏస్పి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మహిళా డిఎస్పి లత, ఉమెన్ ఎస్సై దీపిక, శక్తి టీం మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ లీకేజీలు రాకుండా చూడాలి

సకాలంలో పన్నులు వసూలు చేయండి : కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : నగరంలో ఎక్కడా భూగర్భ డ్రైనేజీ కాలువల లీకేజీలు రాకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరపాలక సంస్థ పరిధిలోని 35 వ వార్డులో డిప్యూటీ మేయర్ ఆర్.సి.ముని కృష్ణ, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు, అనంతరం కార్యాలయంలో అధికారులతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో భూగర్భ డ్రైనేజీ కాలువల లేకేజీల పై పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయన్నారు. వీటిని అరికట్టేందుకు తగు ప్రణాళికలు చేపట్టాలని అధికారు లను ఆదేశించారు. నగరంలో ఎక్కడా చెత్తకుప్పలు లేకుండా శుభ్రం చేయాలని అన్నారు. కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా అస్థిపన్నులు, నీటి పన్నులు తదితర పన్నులను అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి సకాలంలో వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. సకాలంలో పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని ప్రజలకు కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డిసిపి మహాపాత్ర, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, మేనేజర్ హాసిమ్, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.